4. నీతికవచంబును – నెనరుతో ధరియించి – నిలిచెదము నిలిచెదము – లోక = ఘాతకుండైన పి – శాచిని యెదిరించి – కట్టెదము కట్టెదము ॥యేసు॥

5. శోక మొందక యేసు – రాకడ కాశించి – రంజిల్లు చుండెదము – దూత = మూంకలతో గూడి – మోద మొప్ప యేసుని – పొగడెదము పొగడెదము ॥యేసు॥

## 401 క్రైస్తవ నిర్భయము

రా – నాధనామక్రియ తా–ఏక

వెరువనేల మనసా – క్రీస్తుని – వేండవే నా మనసా = యిరుకునం బడి యెదు – వేళలోం క్రీస్తుని – చరణము చేరువ – జేరిన సుఖ మది ॥వెరువ॥

1. శోధన కాలమునం – క్రీస్తుని – బోధకు చెవి నిమ్మా = సాధించెదు సా – తానుని వల మరి – ఛేదించెదు నింకం – బెదరకు ॥వెరువ॥

2. పాపపు స్త్రీ వచ్చి – పరిమళ తైలము తాం దెచ్చి = పాప మెడలు నని – తనలో ననుకొని – యేపున క్రీస్తుని – నెలమి భజించెను ॥వెరువ॥

3. గ్రుడ్డివాడు నిలిచి – మార్గము – బద్ద యేసుని బిలచి = చెడ్డవాడనని – చేయివిడువకు మన – దొడ్డ క్రీస్తు [1]కందోయి నొసంగెను ॥వెరువ॥

4. గాసి బడుచు రోగి – యగు చెలి – యాశచేత వచ్చి = వాసిగ యేసుని – వస్త్రమంటి సుఖ – వాసి యయ్యె ప్రభు – యేసుని కృపచే ॥వెరువ॥

5. లాజరుండు మృతుడై – పడువే – ళ సమాధికి వచ్చి = లాజరా యని – బల్కరుణను బిలువంగ – రాజిల బ్రతికెను – బ్రాణాన్వితుండై ॥వెరువ॥

6. పరిసయ్యునిలోని – భావము – ప్రభు తాం గనుంగొనుచుం = తిరిగి పొమ్ము నీ – దురితము వెడలెను – వెరువకు మని యాదరముగ బలికెను ॥వెరువ॥

[1]రెండు కన్నులు [2]కూడుకొనినవాడు



## 402 దేవుండే మన దిక్కు

రా – ఖరహరప్రియ తా–ఆది

దినదినముకు – దిక్కు నీవే – మా దేవుండా – మమ్ము = కనిపెట్టి కాపాడ నెపుడు – కర్త వీవే కర్త వీవే ॥దినదినమునకు॥

1. పనికిమాలిన వారము – పాపిష్ఠులము నీదు = కనికరమును జూచి కృపతోం – గావు మమ్ముం గావు మమ్ము ॥దినదినమునకు॥

2. పాప మైన లోక మైన పి– శాచక మైన మమ్ముం = భట్టి రక్షింప వచ్చినం – బ్రాపు నీవే ప్రాపు నీవే ॥దినదినమునకు॥

3. కష్టములు – కాని శోధనలు మమ్ముం = జుట్టు కొనంగ నీ కృపనెంతో – చూపుదువే చూపుదువే ॥దినదినమునకు॥

4. నిందలైన దెబ్బ లైన – నీదు నామమున మేము = పొందంబోవు కాలమందుం దండ్రి వీవే తండ్రి వీవే ॥దినదినమునకు॥

5. సత్యమైన వాక్య మిచ్చి – సారమును దెల్పి నీదు = నిత్యజీవ మార్గ మందు – నిలిపితివే నిలిపితివే ॥దినదినమునకు॥

6. ఆసం గొల్పి యాత్మలో నా క్యానుభవ మొందించి నీకు = దాసులమై బ్రతుకునట్లు – ధైర్య మిమ్ము ధైర్య మిమ్ము ॥దినదినమునకు॥

7. విశ్వాస నిరీక్షణ ప్రేమ – లింపుగా మాకు నీవు = శాశ్వతముగం బంపించుమీ – శ్రేష్టముగను శ్రేష్ఠముగను ॥దినదినమునకు॥

– గొల్లపల్లి నతానియేలు

## 403 క్రీస్తు పేరటం బాడుట

రా – ఆనందభైరవి తా–ఆది

పాడుదును క్రీస్తు పేర పదము – నెంతో – వేడుదు నా దివ్యాగురు నివ్విధముం = జూడంజూడ మదిలో నెంతో – వేడుకగా మీఱె వింత – ఱేడుం బోలినవా డిహ – లేండు లేండందు నహహా ॥పాడుదును॥

1. పెక్కు పాపములలోన మణంగి – నాదు –తక్కువ బుద్ధిచే నందణంగి దిక్కు గానక నుండు వేళ – దిక్కయి చనుదెంచి మరల – గ్రక్కున కరముం జూచి – చక్కికిం జేర్చి ప్రోచె ॥పాడుదును॥